http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 22 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### సచివాలయ నిర్మాణ ఖర్చు

## రూ. 1500 కోట్లు

- ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక
- బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తింపు
- రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవు
- ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు.

హైదరాబాద్

సచివాలయ నిర్మాణం, వ్యయం అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయానికి వెచ్చించిన నిధులు, నిర్మాణం, నాణ్యత, ఐటీ పరికరాల కొనుగోలు అంశాలను తేల్చాలని విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. సర్కారు ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వింగ్‌ల వారిగా విచారణ మొదలుపెట్టింది. అయితే, ఈ విచారణలో సచివాలయం నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగినట్లు - మిగతా3లో

# ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం



- దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది
- ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది
- రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారు
- 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశాం
- కేసీఆర్ అలా చేయకపోయి ఉంటే చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేది
- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ

నారాయణపేట

అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో - మిగతా3లో



### జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం
- ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది



### భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

- అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం.. కొత్త మలుపు
- ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌ల పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.
- ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం



## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

- టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారంభించబోతోంది
- ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది
- 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది
- త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు.
- టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి
- ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది

### యూఎస్ఎఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

- "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది
- ఇది తీవ్రంగా కలవరచే అంశం
- ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది
- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్



### డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే

# అభివృద్ధి

- అవినీతికి పెద్దపీట వేశారు.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ఫైర్
- తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవి
- కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుంది
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



మెదక్

తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని కానీ ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని - మిగతా3లో

## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్లాన్

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా?
- కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్
- కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు



పెద్దపల్లి

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేడు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా?. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట - మిగతా3లో

అగ్నిధార
http://www.agnidharanews.com

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు,




తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్దపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమోబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు




సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న




నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం..




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.

**ఎర్డోగాన్ ఏమన్నారు?**


పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డెగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?**

కేంద్ర పాలత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హోదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

**న్యూఢిల్లీ:** అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం వ్యవహారం.. కొత్త మలుపు తిరిగింది. ఆ సాయం భారత సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసేందుకేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ లోపు ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం వెలువడంది.




దాని ఆధారంగా బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పర ఆరోపణలతో మండిపడుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంపు కోసం ఇచ్చిన ఆ నిధులను బంగ్లాదేశ్‌లో ఓ ప్రాజెక్టు వినియోగించారన్నది ఆ కథనం సారాంశం?. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి.. బీజేపీ, ఆ పార్టీ అనుకూల మీడియాపై విరుచుకుపడ్డారు. దానిని షేర్ చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీపై నిప్పులు చెరుగుతోంది. అయితే.. ఆ కథనాన్ని ఫేక్ అంటూ బీజేపీ ఖండించింది. భారత్ లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ 21 మిలియన్ డాలర్ల(రూ.182 కోట్ల నిధులు) కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు బైడెన్ ప్రయత్నించారని ట్రంప్ విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ఈ ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్ గాంధీ కీలుబొమ్మలా మారారని బీజేపీ ధ్వజమెత్తగా.. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ తిప్పికొట్టింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ విమర్శించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ కొట్టిపారేసిం ది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది.

## యూఎస్ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియలో జ్యోకం చేసుకునేందుకు గత బైడెన్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్లు కేటాయించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడం, అక్కడ ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నం చేసినట్టు ఉందని వ్యాఖ్యానించడంపై భారత విదేశాంగ శాఖ శుక్రవారంనాడు స్పందించింది. అమెరికా కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ సమాచారం తీవ్రంగా కలవరపెడుతోందని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇది తీవ్రంగా కలవరచే అంశం. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది. దీనిపై సంబంధిత శాఖలు, ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు దీనిపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత దీనిపై అప్డేడ్‌తో మీ ముందుకు వస్తాం" అని మీడియాతో మాట్లాడుతూ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ గురువారంనాడు వాషింగ్టన్ డీసీలో జరిగిన రిపబ్లికన్ గవర్నర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో ఎన్నికల కోసం మనం 21 మిలియన్ డాలర్లు ఎందుకు కేటాయించాలి? మనకే చాలా సమస్యలు ఉన్నాయి. మనం మన ఎన్నికల గురించి చూసుకోవాలి. భారత్‌లో ఎన్నికల కోసం 21 మిలియన్ డాలర్లు కేటాయించిన విషయం మీకు తెలుసా? అక్కడే ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. ఇది కిక్‌బ్యాక్ స్కీమ్‌లా కనిపిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనికి ముందు ఫిబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ యూఎస్ఏఐడీ నిధుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. పొదుపు చర్యల్లో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించి 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్ట ప్రకటించింది. కాగా, యూఎస్ఏఐడీ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో చెప్పాలనే డిమాండ్లు భారత్‌లో మొదలయ్యాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదానికి కూడా దారితీసింది. కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వానికి, ఎన్జీఓలకు మిలియన్ డాలర్ల నిధులు అందాయని బీజేపీ విమర్శలు గుప్పించింది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే ఈ వాదనను కాంగ్రెస్ కొట్టివేసింది. ట్రంప్ చేసిన ఆరోపణల్లో అర్థం లేదని, యూఎస్ఏఐడీ నిధులు ఎవరెవరికి అందాయనే వివరాలతో ఆయన శ్వేతపత్రం విడుల చేయాలని డిమాండ్ చేసింది.

# ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు చీరలు కానుకగా ఇవ్వనున్నామని ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..**

రూరల్, అర్బన్ అనే తేడా లేదు.. తెలంగాణలో మహిళలంతా ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. నిధులు తాము ఇస్తాం.. నిర్వహణ మీరు చేయాలని అన్నారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అలాగే నిర్వహించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగింది**

కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో జగన్‌ను అధికార లాంఛనాలతో ఆహ్వానించి, పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందని ఆరోపించారు. "ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పులు మోసింది, ఊడిగం చేసింది కేసీఆర్ కాదా అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ వేల కోట్ల రూపాయలు మింగారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడితే అది కూలిపోయిందని మండిపడ్డారు. లగచర్లలో గొడవ పెట్టాలని చూశారని, కలెక్టర్‌ను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. మా పాలమూరు ప్రాంతానికి పరిశ్రమలు రావొద్దా? ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.



గట్టిగా కొడతానని కేసీఆర్ ఇటీవల అంటున్నారని, కొట్టడానికి అదేమైనా ఫుల్లా? హాఫా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొట్టాల్సింది తనను కాదని, తప్పు చేస్తున్న ఆయన కొడుకు, అల్లుడిని కొట్టాలని వ్యాఖ్యానించారు. గట్టిగా కొడితే తమ పార్టీ కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల బిక్షే అన్నారు.

**ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారు**

ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే ఓట్లు అడగాలని బీఆర్‌ఎస్ నేతలు అంటున్నారని, అందుకు తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని, డబుల్ బెడ్రూంలు ఉన్న చోట బీఆర్‌ఎస్ అడగడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి కేసీఆర్ మార్కెటింగ్ చేసుకున్నారని ఆరోపించారు. తనపై కోపంతో కేసీఆర్ పాలమూరుపై కక్ష కట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులపై తాను దృష్టి సారించానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలవలేదని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఒక్కటి కూడా రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు, అదో పార్టీయా అని ఎద్దేవా చేశారు.

**మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే పంచాయితీ పెట్టాలని చూస్తున్నారు**

మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే కొంతమంది పంచాయితీ పెట్టాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. పాలమూరుకు ముఖ్యమంత్రి రూపంలో ఒక అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. మన ఇంటి బిడ్డకు అవకాశమొస్తే కడుపులో కత్తులు పెట్టి చంపాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి పాలమూరు యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పనులు చేసే బాధ్యత తనదని, తనను కాపాడుకునే బాధ్యత మాత్రం పాలమూరు ప్రజలదే అన్నారు. మనకు మళ్లీ ఇలాంటి అవకాశం రాదని ఆయన అన్నారు. మనకు అవకాశం వచ్చినప్పుడే ప్రాజెక్టులు పూర్తి చేసుకుందామని అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన అన్నారు.

**భూసేకరణను అడ్డుకోవద్దని విజ్ఞప్తి**

పాలమూరు ప్రజలు భూసేకరణను అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇస్తామని అన్నారు. ఇక్కడ మీ బిడ్డ, మీ సోదరుడు ఉన్నాడని, కాబట్టి పరిహారం తప్పకుండా ఇస్తామన్నారు. నష్టపరిహారం ఇచ్చి, ఉద్దండపూర్ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రజల కష్టాలను తీర్చకుంటే మీ బిడ్డ అధికారంలో ఉండి ఏం లాభమని వ్యాఖ్యానించారు.

**కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా... ఏ సెంటరైనా వస్తాం: రేవంత్ రెడ్డి సవాల్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన, తెలంగాణలో కాంగ్రెస్ 12 నెలల పాలనపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా? అని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ చేశారు. ఏ సెంటర్ అయినా, ఎప్పుడైనా, తాను, దామోదర రాజనర్సింహ వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, లోక్ సభ ఎన్నికల సమయంలో మోదీ ఇచ్చిన హామీలపై చర్చించుదామని ఆయన అన్నారు. అధికారంలోకి వస్తే విదేశాల్లోని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని పేదలకు పంచుతానని నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్కరి ఖాతాలలో అయినా వేశారా అని నిలదీశారు. పైగా నల్లధనం ఉన్నవారు మన దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చింది లేదు... పేదలకు ఇచ్చింది లేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఈ పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? అని ప్రశ్నించారు. మోదీ, బీజేపీ ఇచ్చిన హామీలపై చర్చకు ప్రధాన మంత్రి బంట్రోతులు వస్తారా లేక ఆయనే లెక్క చెబుతారా? అని నిలదీశారు. తెలంగాణలో కేసీఆర్ ఒక రకంగా మోసం చేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ మరో రకంగా చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.

# మరోసారి జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**హైదరాబాద్ :** జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్‌ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. గతంలో బీఆర్‌ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా.... అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు. కాగా.. జీహెచ్‌ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్‌ఎంసీలో




పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# అసలు ఇంతకీ తప్పు ఎవరిది?

ఐఏఎస్, ఐపీఎస్, అఖిలభారత సర్వీసు అధికారుల తీరుతెన్నులపై తెలంగాణ ముఖ్యమంత్రి ఆసక్తికరమైన అంశాన్ని లేవనెత్తారు. అధికారులు తమతో తప్పులు చేయించరాదని, నిష్పక్షపాతంగా ఉండాలని రేవంత్ రెడ్డి అనడం ఆహ్వానించదగ్గ పరిణామం. యాదృచ్ఛికమైన అంశం ఇంకోటి ఉందిక్కడ. రేవంత్‌రెడ్డికి రాజకీయ గురువుగా భావించే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి ఈ విషయంలో పూర్తి వ్యతిరేకం!. రెడ్‌బుక్ పేరుతో ఇప్పటికే ఏపీలో అరాచకం సృష్టిస్తున్న ఆయన తమది రాజకీయ పాలనేనని మొహమాటం లేకుండా పచ్చిగా... బహిరంగంగానే మాట్లాడుతుంటారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రాసిన పుస్తకావిష్కరణ సభలో రేవంత్ అఖిలభారత సర్వీసు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాజకీయ నేతలు ఒక తప్పు చేయాలంటే.. అధికారులు మూడు తప్పులు చేద్దామంటున్నారని వ్యాఖ్యానించారు. తద్వారా రాజకీయ నేతలు అధికారులతో తప్పులు చేయిస్తున్నారని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ పాయింట్ ఆధారంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరులు విమర్శలు చేశారు. విత్తు ముందా? చెట్టు ముందా? అన్నట్లు నేతల కారణంగా అధికారులు తప్పులు చేస్తున్నారా? లేక అధికారులు నేతలతో తప్పులు చేయిస్తున్నారా? చర్చనీయాంశం. నిజానికి ఇది రెండువైపుల నుంచి జరుగుతున్న తప్పే. రాజకీయ నేతలు అధికారంలోకి వచ్చేంత వరకూ ఒకలా.. ఆ తరువాత అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇంకోలా ప్రవర్తిస్తున్నారన్న విమర్శ ఉంది. ఎన్నికల్లో గెలుపునకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. అధికారం దక్కితే పెట్టిన ఖర్చును ఎలాగోలా చక్రవడ్డీలతో రాబట్టుకోవాలని నేతలు యత్నిస్తూంటారు. ఈ క్రమంలో అధికారులు తమ మాట వినేలా చేసుకునేందుకు నేతలు అన్ని పన్నాగాలు పన్నుతూంటారు. చెప్పినట్లు వినని అధికారిని శంకరగిరి మాన్యాలు పట్టించేందుకూ వెనుకాడరు. ఇదిలా ఉంటే ఇంకోవైపు కొందరు అధికారులు ముఖ్యమంత్రిని తెగ పొగుడుతూంటే.. కొందరు మంత్రులతో గిల్లికజ్జాలకు దిగుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎవరైనా సమర్థులైన అధికారులను విస్తృ?త ప్రజా ప్రయోజనాల కోసం వాడుకోగలుగుతున్నారా? అంటే కొంచెం ఆలోచించాల్సి వస్తుంది. రాజకీయ నేతల్లో మాదిరిగానే అధికార యంత్రాంగంలోనూ రాజకీయాలు, వర్గాలు ఉన్నాయన్నది నిజం. ఉత్తరాది, దక్షిణాది, కులం, ఒకే రాష్ట్రంలోని ప్రాంతం వంటి అంశాల ఆధారంగా అధికారులు ఒకరినొకరు విభేదించుకున్న సందర్భాలు బోలెడు. అఖిలభారత సర్వీసు అధికారులంటే పదవుల్లో ఉన్నవారు చాలా గౌరవం ఇచ్చేవారు. అధికారులు కూడా ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో వచ్చిన వారే ఎక్కువగా ఉండేవారు. కాని రాను, రాను నేతల్లో, అధికారుల్లోనూ మార్పు వచ్చింది. జనాన్ని నేతలు కరప్ట్ చేస్తున్నారా? లేక జనమే నేతలు కరప్ట్ అయ్యేలా చేస్తున్నారా? అంటే సమాధానం వెతుక్కోవాల్సిన పరిస్థితి. దురదృష్టవశాత్తు అధికారులతోపాటు న్యాయ వ్యవస్థలోనూ సమాజంలోని అన్ని అవలక్షణాలు వచ్చి చేరుతూందన్న బాధ చాలామందిలో ఉంది. అది వేరే విషయం. ఒకప్పుడు ముఖ్యమంత్రులుగా ఉన్నవారు నిబంధనల ప్రకారమే నిర్ణయాలు చేయాలని చెప్పేవారు. కానీ ఆ తర్వాత కాలంలో ప్రజల ఆకాంక్షలలో మార్పులు రావడం వల్ల ,వారిలో స్వార్థచింతన పెరగడం వల్ల నిబంధనలు ఎలా ఉన్నాయన్నది ముఖ్యంకాదు.. అవసరమైతే వాటిని మార్చండి.. మేము చెప్పే పనులు చేయండి అని ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. దాంతో అధికారుల్లోనూ మార్పులు వచ్చాయి. పలువురు అధికారులు తమ సంగతేమిటి? అనే ఆలోచనకు వస్తున్నారు. ఉమ్మడి ఏపీలో కొందరు ముఖ్యమంత్రుల అనుభవాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు కనిపిస్తాయి.

ఒకప్పుడు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసే సీనియర్ అధికారుల సంఖ్య పరిమితంగా ఉండేది. కానీ రాను, రాను సీఎం ఆఫీసులోనే అధికారం కేంద్రీకృతమవుతోంది. దాంతో తమకు కావల్సిన అధికారులనే వీరు నియమించుకుంటున్నారు. ఎస్వీ ప్రసాద్ వంటి అధికారులు కొద్ది మంది మాత్రం పార్టీ, ముఖ్యమంత్రి ఎవరన్న దానితో సంబంధం లేకుండా పలువురు సీఎంల వద్ద కీలకమైన బాధ్యతలలో ఉండేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి మారితే ఆయన పేషీలోని అధికారులు, సీఎస్ పోస్టులో ఉన్నవారు సైతం తిరిగి పోస్టు కోసం ఇబ్బంది పడవలసి వస్తోంది. ఆ విషయంలో రేవంత్ ప్రభుత్వం కొంత బెటర్ అని చెప్పాలి. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న సీఎస్ శాంతికుమారినే కొనసాగించారు.

## ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

మార్చుతున్నారు?. కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో కేంద్ర బడ్జెట్‌పై ద?మ్ముంటే బహిరంగ చర్చకు రండి. మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయండి. కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 27న మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతోపాటు వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి..**

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## సంధి ముగిసింది.. చర్యలు తీసుకోవడమే ఆలస్యం



**హైదరాబాద్ :** ప్రతిపక్షంతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారంటూ ప్రభుత్వంలోని పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారులపై కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రాజకీయపరిణామాలపై మధుయాష్కీ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేష్ కుమార్ బాగోతం ఇంకా బయటపడాలి. సోమేష్ కుమార్ అండతోనే జీఎస్టీ కుంభకోణం జరిగింది. దోచిపెట్టిన ,దాచి పెట్టిన అధికారుల పై విచారణ జరగాలి. అభయ్ కుమార్ లాంటి వారి పై చర్యలు అవసరం. విచారణలో వేగం లేనందునే కాంప్రమైజ్ అయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. విచారణ చేయాల్సిన అధికారులే దోషులు కావడంతో విచారణ ముందుకు సాగడం లేదు. సింగరేణిలో కవిత కు అన్ని రకాలుగా సహకరించిన అధికారి ..మా ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ఉన్నారు. సంధి కాలం ముగిసింది.. చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని పక్కన పెట్టాలి. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారం లీక్ చేస్తున్నారు'అని మండిపడ్డారు.

## జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?: జగదీశ్ రెడ్డి

**చంద్రబాబు, రేవంత్, కాంగ్రెస్, బీజేపీల వల్ల తెలంగాణకు ద్రోహం జరిగిందన్న జగదీశ్ రెడ్డి**


**ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని మండిపాటు**

**కేసీఆర్ ను విమర్శించేందుకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని వ్యాఖ్య**

తెలంగాణకు జరిగిన ద్రోహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలు బాధ్యులని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించిన నీళ్లను ఏపీ తీసుకెళుతోందని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని అన్నారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతోందని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇస్తే... కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి... కేంద్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల నీటి గురించి మాట్లాడాలని చెప్పారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తెలంగాణకు వస్తే గౌరవించుకోవద్దా? అని ప్రశ్నించారు. మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా? అని అడిగారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటికి ఎప్పుడూ ఇబ్బంది రాలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు, జగన్ ఒకే వైఖరితో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించిన బీఆర్‌ఎస్ పార్టీ ఆనాడు రాజశేఖరరెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చిందని చెప్పారు. సర్పంచ్ కి కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలదని... వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కేసీఆర్ ను విమర్శించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు సాధించడం చేతకాదా? అని ప్రశ్నించారు.

## సచివాలయ నిర్మాణ ఖర్చు రూ. 1500 కోట్లు

-మొదటిపేజీ తరువాయి




తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ విభాగంపై విజిలెన్స్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికలో సెక్రటేరియట్‌లో మొత్తం కంప్యూటర్స్, ఫోన్స్, హార్డ్‌వేర్, టీవీలు, ఎలక్ట్రానిక్స్ సహా కలిపి రూ. 320కోట్లకు పైగా ఖర్చు దాటిందని విజిలెన్స్ పేర్కొంది. కనీస నిబంధనలు పాటించకుండా ఐటీ విభాగానికి చెందిన పరికరాలను కొనుగోలు చేసినట్లు తేల్చింది. బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తించింది. రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాదాపుగా ఇప్పటివరకు రూ. 500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ప్రభుత్వం సదరు సంస్థకు నిధులను విడుదల చేసింది. మొత్తం అంచనా రూ. 1500 కోట్ల వరకు ఉంటుందని విజిలెన్స్ తాత్కాలిక రిపోర్టులో పేర్కొంది.

# సంపాదకీయం

## లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్–డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్–సి.ఒ.పి)–29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్–28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ొ%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు. ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్బర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి. మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభావాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది. శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలిజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది. పైగా 2026 నాటికి "భారత కార్బన్ బడ్జెట్" రూపొందుతుందని చెప్పుకొచ్చింది. అయినా మనం బొగ్గును వదల్లేం! పెట్రోలియం దిగుమతుల్ని తగ్గించలేం. ప్లాస్టిక్ వస్తువుల్ని అదుపు చెయ్యలేం. ఫ్లెక్సీలు లేకుండా బతకలేం. జీవ వైవిధ్యమున్న ప్రాంతాల్ని, ముంపు భూముల్ని రక్షించలేం. 2022–2024ల్లో సంభవించిన తుఫాన్లు, వేసవి తాపాలు మనల్ని హెచ్చరిస్తున్నా, మన లక్ష్యం వాణిజ్య కార్పొరేట్లకు రాయితీలు, ఓటర్లకు తాయిలాలు! అందుకే మనం "హిపోక్రసీ" ప్రహసనంలో ప్రముఖులం.

# నేటి తరానికి ఆదర్శం కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం



ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్తానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు." విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది. కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు.

ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్?ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు. 1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది. 1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు. 1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# విశ్వవిద్యాలయాల వ్యవస్థాపకుడు



దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ౦ ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్‌కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవవాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నారని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశా రు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు. గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# ఉద్యమ కారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 250 గజాల స్థలమును ఇవ్వాలని అలాగే ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఝూర?ండ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా పెన్షన్ ఇవ్వాలని స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చినటు వంటి అన్ని విధాల అవకాశాలు కల్పించాలని ఈ యొక్క లేఖలో తెలియజేయడమైనది. పెద్దపల్లి జిల్లాలోని కమాన్పూర్ మండల కేంద్రంలో పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టడం జరిగినది. అలాగే పోస్ట్ కవర్ను సబ్ పోస్టుమాస్టర్ చిరంజీవి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కి పంపించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం రాష్ట్ర కార్యదర్శి కళాధర్ రెడ్డి . కమాన్పూర్ మండల అధ్యక్షులు మట్ట రాజయ్య కమాన్పూర్ మండల ఉపాధ్యక్షులు దాస రామస్వామి . పొన్నగంటి రాజనర్స్ . అనవేన భూమయ్య గుండ్రాతి మల్లయ్య దండ పెల్లి రాజయ్య. సాగి అజిత్ కుమార్. మట్ట రాదా పంతగాని రవి. గుర్రం శంకర్ కొలిపాక శంకర్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# నిత్యవసర సరుకులు అందజేత



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** రొంపికుంట గ్రామపంచాయతి పరిధిలోని పేద కుటుంబానికి చెందిన కొయ్యడ ఐలమ్మ ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం తో పాటు 17రకాల నిత్యావసర సరుకులు సుందరం ఫౌండేషన్ ఫౌండేషన్ ఫౌండర్, బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ ద్వారా వారికి అందజేసారు, అలాగే కమాన్పూర్ గ్రామపంచాయతి పరిధిలోని కేశవ నగర్ కి చెందిన జంగపల్లి సావిత్రికి, న్యూ SC కాలనీకి చెందిన తిప్పారపు ప్రభాకర్లకు కూడా ఒక్కొక్కరికి 25కిలోల బియ్యం సాయంగా అందజేశారు. మా ఫౌండేషన్ ద్వారా ప్రతీ పేద భాధితుడికి నిస్వార్థమైన మనస్సుతో సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని ఈసందర్భంగా వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్య వజ్రాయుధం లాంటిది : ఎంఈఓ రాజు నాయక్




## అవసరానికి మాత్రమేసోషల్ మీడియా వాడాలి
## మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :**విద్య వజ్రాయుధం లాంటిదని ప్రణాళిక ప్రకారం చదివితే చరిత్ర సృష్టించవచ్చునని ఎంఈఓ రాజు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రివిజన్ బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎప్పటికప్పుడు ప్రణాళిక ప్రకారం చదువుకుంటే విజయాన్ని ఒడిసి పట్టవచ్చునని చదువుతోనే చరిత్ర సృష్టించగలమని సకల సంపదలకు మూలం చదువు ఒకటేనని సూచించారు. అనంతరం ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దశలో విద్యార్థులు సోషల్ మీడియాతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంచిని గ్రహించి చెడు పట్ల దూరంగా ఉండాలని ఆకతాయిల వేధింపుల కు గురైన వెంటనే వందకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని చెడుకు దూరంగా ఉంటూ మంచి వాటిని సుగుణంగా మార్చుకున్నప్పుడే సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పాండురంగారావు, సామాజిక ఉద్యమ నాయకులు సురేష్, ప్రిన్సిపాల్ రమా, మ్యూజిక్ టీచర్ శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మృతి చెందిన రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ న్యూపోరట్పల్లి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెర్గు లింగమూర్తి, ముస్కే బినేష్ కుటుంబాలను గురువారం నాడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలువేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యలు పరిష్కరించే వారిని గెలిపిద్దాం

## ఖనిలోని 33వ డివిజన్ లో పట్టభద్రులతో సమావేశం నిర్వహించిన మద్దెల దినేష్

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా పట్టభద్రుల సమస్యల పై పోరాడేవారిని, పట్టభద్రల & నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లతో గోదావరిఖనిలోని 33వ డివజన్లో శుక్రవారం రోజున మద్దెల దినేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు రామగుండం నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను , జ్ఞానిగా పేరన్న వారిని మాత్రమే గెలిపించాలని వారు స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సీగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవ్ అన్నారు. విద్యావ్యవస్థ ను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, మరియు జాబ్ మేళలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టబద్రులైన ప్రయివేట్ ఉద్యోగుల ప్రాథమిక అవసరలైన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవల్సిన అవసరం ఉందన్నారు. నీతికి నిజాయతికి కట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27న ఓటు హక్కు వినియిగించుకోవాలి అని దినేష్ పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఎం. శ్రీనివాస్, కె. రమేష్ కుమార్, పి. సుజాత శ్రీనివాస్, ఎం. మౌనిక, కె. రజిని, రవి కుమార్, ప్రసున్న కుమారి, అకాష్, అనూష, అభిలాష్, ప్రేమ లత, సౌజన్య, మరియు ఎస్. మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రం సందర్శన



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** చెన్నూరులోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ, నిన్న సీసీఐ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నందుకు ఎంపీ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రైతుల సమస్యలను విన్న గడ్డం వంశీకృష్ణ , పత్తి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో స్పింకర్ పైపులు పంపిణీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం రాచూరు గ్రామంలో అర్హులైన రైతులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు ఎల్లిఘాస్ ఖాన్ పేట కృష్ణయ్య, దుబ్బ లక్ష్మయ్య, గూల్ల జంగయ్య లకు సబ్సిడీ స్పింక్లర్ పైపులను డీలర్ శ్రీధర్ రెడ్డితో ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పడకంటి వెంకటేష్,గుత్తి చంద్రశేఖర్, అందజేశారు.

# దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన ఎడ్మసత్యం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ దర్గా వద్ద మైముదా బేగం కుటుంబ సభ్యులు దర్గా దగ్గర ప్రతి ఏటా ఉత్సవాలు జరుపుతారు, ప్రతి ఏటా దర్గా ఉత్సవాలకు వెళ్లి కులమతాలకు అతీతంగా ముక్కులు సమర్పించుకోవడం చాలా సంతోషకరమని, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కార్యక్రమలో, పాటు బి ఆర్ఎస్ నాయకులు మారోజు మధు,ఖాదర్,రాజు మహేష్,జైలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పై అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదు



## నమ్ముకున్న వారి నోట్లో మన్ను కొట్టే వ్యక్తిత్వం కౌశిక హరిది
## కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా

**అగ్నిధార న్యూస్,( రామగుండం)::** అధికారంలోకి ఏ పార్టీ వస్తే ఆ పార్టీలో చేరి నమ్ముకున్న కార్యకర్తలను ప్రజల్ని మోసం చేస్తూ వారి నోట్లో మన్ను కొట్టే వ్యక్తిత్వం కౌశిక్ హరిదని కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా అన్నారు. ఈ మేరకు గురువారం ఎన్టిపిసి లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కౌశిక్ హరికి కొంచమైనా ఇంగిత జ్ఞానం ఉంటే మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని హితవుపలికారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ చేసే అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక చూడలేక కళ్ళ మంటతో అవాకలు చేవాకులు మాట్లాడితే ఖబడ్దార్ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, నాలుగవ డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, రెండో డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్, యువజన నాయకులు జూల అవినాష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 23 న గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష




**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహి ంచబడుతున్న గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఈ నెల 23 ఆదివారం నిర్వహించబడుతుందని మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గురుకుల ఐదో తరగతికి ప్రవేశ పరీక్ష, 6, 7, 8, 9 తరగతులకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్, ఆధార్ కార్డ్, బ్లూ, లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 లోపు చేరుకోవాలని ఆయన సూచించారు.

# నారాయణపేట పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నారాయణపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.

# పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ కు ఘన సన్మానం

## పదవికి వన్నె తేవాలని ఆకాంక్షించిన మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అజయ్

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ కార్యాలయం నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్ ను శుక్రవారం మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడిపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో తాను ఆర్టిఏ మెంబర్ గా నియమితులయ్యానని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను అందరి సమన్వయంతో పని చేస్తు ముందుకెళ్తానని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఆర్టిఏ కార్యాలయానికి భూమి సేకరణ, భవన నిర్మాణానికి నిధుల మంజూరు గురించి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడిపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ మంథని పట్టణానికి చెందిన మంథని సురేష్ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా, అంకిత భావంతో పనిచేయడం వల్లనే మంత్రి శ్రీధర్ బాబు గుర్తించి ఆర్టిఏ మెంబర్ పదవికి ఎంపిక చేశారని అన్నారు. నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి జిల్లా స్థాయి పదవి చేపట్టడం ఆ సామాజిక వర్గానికి గర్వకారణమని అన్నారు. మిత్రులు మంథని సురేష్ తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాను చేపట్టిన పదవికి వన్నె తెస్తు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దార మధు (తెలంగాణ తేజ), మంథని లక్ష్మణ్ మంథని ఆర్సి (ప్రత్యక్ష సాక్షి), కాసిపేట శ్రీకాంత్ మంథని ఆర్సి (నేటి మాట) సదానందం పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రాజైతే కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డారు

### బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు కంబాలపల్లి అంజి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 18న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతు దీక్ష కార్యక్రమం గురించి పలువురు కాంగ్రెస్ నాయకులు స్థాయికి మించి విమర్శించడం తగదని, గతాన్ని మరిచి విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రైతు బంధు,రైతు బీమా లాంటి కార్యక్రమాలు ఎందుకు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. కెసిఆర్ స్వయంగా రైతు,రైతుల పక్షపాతి, రైతుల కష్టనష్టాలు తెలిసిన గొప్ప అనుభవమున్న వ్యక్తి కాబట్టి దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి ప్రజాభిమానాన్ని పొందారని అన్నారు. తెలంగాణలో రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్ ది అని, రైతులను మోసం చేసి, వంచించి రోడ్డు పాలు చేసిన కీర్తి శిఖరాలు కాంగ్రెస్ నాయకులని అన్నారు. 60 రోజులుగా పాల బిల్లులు అందక పశువులకు పశుగ్రాసము, దాన కొనుగోలుకు పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులకు కనపడతలేదా అని ప్రశ్నించారు.



బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఉండేవిధంగా తీర్చిదిద్దితే, దొంగ మాటలు, మాయమాటలు, దొంగ హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకొని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక 13 నెలల పరిపాలనలో తెలంగాణను తిరోగమనానికి నెట్టేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. ఎన్నికలలో వృద్ధులకు, దివ్యాంగులకు ఇస్తామన్న 4000 వేలు,6000 వేలు పెన్షన్లు ఏమయ్యాయని అడిగారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామన్న కాంగ్రెస్ నాయకులు మీరు నేటి వరకు నెరవేర్చిన హామీలపై కడ్తాల్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల వద్దకు ఓట్ల కోసం వెళ్తే తరిమికొట్టే పరిస్థితి ఉందని గ్రహించి ఎన్నికలు నిర్వహించలేకపోతున్నారని అన్నారు. అధికార దాహం కోసం 420 హామీలు ఇచ్చి నేడు హామీల అమలులో విఫలమై ప్రజాగ్రహానికి లోనవుతున్న ప్రభుత్వం మీది కాదా అని ఆరోపించారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ వార్డు సభ్యులు మహేష్, డాన్ శ్రీను, అంజి నాయక్ ,గ్రామ యూత్ ప్రెసిడెంట్ కొప్పు కృష్ణ,మూడ రవి,అం జాత్, గోపాల్,ప్రశాంత్, మొగిల్ల శేఖర్, రాజు, ప్రేమ్ కుమార్,సిద్ధిగారి సురేష్, కృష్ణ ,రాజ,మహేష్,మో బిన్,సురేష్, కిషన్ నాయక్, సకృనాయక్,శ్రీను ,శ్రీకాంత్,నవీన్, బాలరాజు, శివ,శ్రీకాంత్ నాయక్,జంగయ్య, సాయి,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్ విధానానం వల్ల ఉద్యోగుల ఆర్థికభద్రతకు ముప్పు

### యుపిఎస్ పై యుద్ధం మొదలైంది

**అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్ :** సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎం చంద్రకాంత్మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ జలసౌధ మహబూబ్ నగర్ లో టీ ఎన్ జి ఓ. మహబూబ్ నగర్ టౌన్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యూపీఎస్ పై యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మార్చ్2 న ఉద్యోగ ఉపాధ్యాయుల తో హైదరాబాదులో యుపిఎస్ పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమం ఉంటుందని కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ ఆవిష్కరణలో పాల్గొన్నవి స్టేట్ఐటీ సెల్ ఇంచార్జి గడ్డం వెంకటేష్,జిల్లా కోశాధికారి రాఘవేంద్ర , అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, జిల్లా బాధ్యులు ఖురేషి,ప్రభు,రవిరాజా,సురేష్ వెంకటేష్, గోవర్ధన్ గౌడ్, రాకేష్ మరియు వివిధ డిపార్ట్మెంట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ప్రచారం ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి రెడ్డి

### ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,

**అగ్నిదారన్యూస్:** ఎండపల్లి జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో,, కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగామంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోపే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని,నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రారంభించామని,గత ప్రభుత్వ హయంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని,ఓటమి భయంతోనే నరేందర్ రెడ్డి పైన దుష్ప్రచారం చేయడం జరుగుతుందని,317 జీవో సడలింపు పై



న్యాయ నిపుణులతో సంప్రదిస్తున్నమని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా డిఎస్సీ నిర్వహించి,నియామకాలు చేపట్టడం జరిగిందని,ధర్మపురి ప్రాంతంలోని సంస్కృతాంధ్ర కలశాలను విప్ లక్ష్మణ్ కుమార్ పట్టు పట్టి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందని,నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

**విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ధర్మపురిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రశ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని,గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి కనీసం పాలకులు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని,ధర్మపురిలో పునః ప్రారంభించడానికి సాధ్యం కాదు అన్న సంస్కృతాంధ్ర కలశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు ,మంత్రి కొండ సురేఖ సహకారంతో తిరిగి పునః ప్రారంబించడం జరిగిందని,సుమారు 100 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ధర్మపురికి మంజూరు చేయడం జరిగిందని,బీజేపీ నాయకులు వచ్చి తమ అభ్యర్థిని ఓటు వేయాలని అడిగితే మా ధర్మపురి లోని నేరెల్ల లో ఏర్పాటు చేయాలనుకున్న నవోదయ విద్యాలయాన్ని మీ పార్టీ ఎంపి వేరే ప్రాంతానికి తీసుకెళ్లాలని చూసారని,మా ప్రాంతం విద్య పరంగా అభివృద్ధి కావడం మీకు ఇష్టం లేదా అని బీజేపీ నాయకులను పట్టభద్రులు ప్రశ్నించాలని,పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని,పట్టభద్రులు నరేందర్ రెడ్డి 2 నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ పై చర్య తీసుకోవాలి-సిపిఐ



**వనపర్తి :( ఫిబ్రవరి 21అగ్నిధార న్యూస్ ):** మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ మహిళా కార్మికుల పట్ల ప్రిన్సిపల్ అనుచిత వైఖరి పై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఎండవేడికి స్పృహ తప్పి పడిపోయిన మహిళా కార్మికురాలు పి సుజాతను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మాట్లాడారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఔట్సోర్సింగ్ మహిళా కార్మికులు పనిచేయడం లేదని నింద వేసి ప్రిన్సిపల్ విధులకు రానీయ లేదన్నారు. అబండాలు సరికాదని విధులలోకి వస్తామని ప్రాధేయపడినకనికరించలేదన్నారు. కనికరించి పిలుస్తారేమోనని ఆసుపత్రి గేటు వద్ద ఎండలో వేసి చూసారన్నారు. పి సుజాత అనే మహిళా కార్మికురాలు ఎండ తీవ్రతకు స్పృహ తప్పి పడిపోగా అంబులెన్స్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. తమపై నిందలను జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరుగా సుజాత విలపిస్తోందన్నారు. తక్షణం ఐదుగురిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రిన్సిపల్ వేధింపుపైఉన్నతాధికారులువిచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాల వద్ద ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ బిజెపి తొత్తు- సిపిఐ



**వనపర్తి:( ఫిబ్రవరి 21 అగ్నిధార న్యూస్ ):** బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ బిజెపి తొత్తుగా వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ లు విమర్శించారు. వనపర్తి లో సిపిఐ జిల్లా నేత కళావతమ్మ నివాస గృహంలో విలేకరుల తో మాట్లాడుతూ ఇటీవల కమ్యూనిస్టులు కాంగ్రెస్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని కెసిఆర్ వ్యాఖ్యానించటం దుర్మార్గమన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండించారు. కమ్యూనిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతారని గతంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మాట మార్చి కాంగ్రెస్కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించటం, కెసిఆర్ అహంకారం, అవకాశవాదానికి నిదర్శనం అన్నారు. గతంలో పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన పలు బిల్లులకు కెసిఆర్ మద్దతు ఇచ్చారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరోక్షంగా బిజెపికి మద్దతు ఇచ్చారన్నారు. అందుకే 17 స్థానాల్లో పోటీ చేసిన ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదని ఇదంతా బిజెపికి లాభం చేకూర్చేందుకేనని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో కుమార్తె కవితను రక్షించుకునేందుకే నన్నారు. ప్రతిపక్ష నేతగా ఉండి 14 నెలలుగా అసెంబ్లీకి రావటం లేదన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన పై, కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ పై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదని, ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా%అ% గల్లంతు కావటం తథ్యమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి బీఆర్ఎస్ నాయకుల భరోసా



### మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుబాయ్ తండాకు చెందిన నేనావత రాజు అనిత దంపతులకు కుమార్తె ఝాన్సీ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు వివాహానికి బీఆర్ఎస్ నాయకులు తమ వంతు సహాయ సహకారాన్ని అందించడానికి ఎల్లవేళల ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు నాయకులు పాండు కృష్ణ శంకర్ అంజి సక్రు భాస్కర్ శ్రీను చందర్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్...



**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, ఫిబ్రవరి 21:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన బాణాల రాజు అను వ్యక్తి గత కొంతకాలంగా గంజాయి తాగడానికి అలవాటు పడి గంజాయి కొనడానికి డబ్బులు లేక అట్టి గంజాయి ద్వారానే వ్యాపారం చేస్తే అధిక మొత్తంలో లాభం పొందవచ్చు అని నిర్ణయించుకొని గత రెండు నెలల నుండి మెట్పల్లి ప్రాంతానికి చెందిన గోల్కొండ హరీష్ అను వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి మేడిపల్లి, భీమారం పరిసర ప్రాంతలలో గంజాయి అమ్ముతున్నాడని అదేవిధంగా శుక్రవారం రోజున మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్రిడ్జి వద్ద ఉన్నాడని పక్కా సమాచారం ఆధారంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజు సిబ్బందితోపాటు ప్రదేశానికి వెళ్లి నిందితుని పట్టుకొని అతడి వద్ద నుండి 190 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న, అమ్మిన సేవించిన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని , భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని , పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ




**అగ్నిధారన్యూస్/పెద్దపల్లి ప్రతినిధి :** వక్ఫ్ సవరణ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ యునైటెడ్ ముస్లిం ఫోరం, పెద్దపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామా మస్జిద్ నుండి ప్రారంభమై జండా చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించి, అనతనం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ముస్లిం ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉదృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ర్యాలీలో పెద్దపల్లి పట్టణ ముస్లిం యునైటెడ్ ఫోరం సభ్యులు, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా జెడ్పి సి ఈ ఓ యాదయ్య



**వనపర్తి:(ఫిబ్రవరి 21అగ్నిధార న్యూస్ ):** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా జెడ్పి సీఈవో ఏ యాదయ్య పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో జెడ్పి సీఈఓ యాదయ్య కు వనపర్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు జారీ చేశారు.

అదనపు కలెక్టర్ గా యాదయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## శ్రీశైల క్షేత్ర ఉత్తర ద్వారా సన్నిధి ఉమామహేశ్వరుడికి అభిషేకం చేసిన ఎమ్మెల్యే దంపతులు



### 21 సంవత్సరాలుగా శివ భక్తులకు అన్నదానం

**వనపర్తి : (ఫిబ్రవరి 21అగ్ని ధారన్యూస్) :** శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి.ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు.అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఆలాగే ఆలయ వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీది ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుందని, ఇక్కడ గత 21 సంవత్సరాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కేసుల పరిష్కార సమయంలో.. సీసీ కెమెరాలు సాక్ష్యంగా నిలబడతాయి



**మందమర్రి మండలం ఫిబ్రవరి 21, (అగ్ని ధార న్యూస్):** ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డిమందమర్రి పట్టణం లో గల అంగడిబజర్లో నెల రోజుల కిందట సీసీ కెమెరాల ఉపయోగం పై అవగాహనా కలిపించగా, కాలనీ వాసులు సహకారంతో 04 సిసి కెమెరాలు అంగడి బజార్ సెంటర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిగాను..మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ ఒడ్డి, ఎస్ ఐ రాజశేఖర్, కాలనీ వాసులతో కలిసి, కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు.సిఐ మాట్లాడుతూ...

సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన అంగడి బజార్ కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని,సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా.. వెంటనే తెలుసుకోవచ్చని , సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రి పగళ్ళు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా, నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన కాలనీ వాసులను సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజశేఖర్, తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలవాలని అభినందించారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు 15000 వేలు సహాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలోని గనుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కనుగుబాయ్ తండకు చెందిన నేనావత్ రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బిఖ్య నాయక్ 5000,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్ 5000, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునావత్ రాజు నాయక్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ గోపి నాయక్,హర్యా, భిచ్య,శ్రీను,మాన్య, నాయకులు,యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి బీఆర్ఎస్ నాయకుల భరోసా

**మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుబాయ్ తండాకు చెందిన నేనావత రాజు అనిత దంపతులకు కుమార్తె ఝాన్సీ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు వివాహానికి బీఆర్ఎస్ నాయకులు తమ వంతు సహాయ సహకారాన్ని అందించడానికి ఎల్లవేళల ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు నాయకులు పాండు కృష్ణ శంకర్ అంజి సక్రు భాస్కర్ శ్రీను చందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది ఆంధ్ర ప్రభుత్వము 660 టీఎంసీల నీటిని హక్కుకు భిన్నంగా వాడుకున్నది.

**పాలమూరు రంగారెడ్డి ని ఎందుకు పక్కన పెట్టారు**

**వనపర్తి మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి :( ఫిబ్రవరి 21 అగ్ని ధార న్యూస్) :** వనపర్తి లో శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,ఈ ఏడాది ఆంధ్ర ప్రభుత్వం 660 టీఎంసీల నీటిని హక్కుకు భిన్నంగా అదనంగా వాడుకున్నదని వాడుకున్నదే కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎటకారంగా ఏటిపాలు అయ్యే నీళ్లు వాడుకున్నానని చంద్రబాబు నాయుడు చెబుతుంటే, చేతగాని రేవంత్ ప్రభుత్వం చేతులు కట్టుకొని కూర్చున్నదని,కనీసం నాగార్జునసాగర్ నుంచి అదనంగా నీళ్లు వాడుకుంటున్న అడగడానికి రేవంత్ ప్రభుత్వానికి చేత కావట్లేదని,చేసేది చేయమంటే గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప మరిఏ పని చేతకాదని ఆయన ఎద్దేవచేశారు.పాలమూరు,రంగారెడ్డిని ఎందుకు పక్కన పెట్టారు అని అయన అన్నారు.పాలమూరు రంగారెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పక్కన పెట్టిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణకు నదీ జలాలలో సాగునీటి వాటాపైకూడా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.34 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను నిర్మించాంమని,గతంలో కాంగ్రెస్ తలపెట్టిన భీమా, కోయిల్ సాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను తలదన్నే ప్రాజెక్టులను చేపట్టాం' హామీలతో అధికారంలోకి వచ్చి రైతుబంధు రైతు భరోసా రుణమాఫీ అన్ని తుంగలో తొక్కారని, మహిళలకు, రైతులకు, ఒకటేమిటి అన్ని కమ్యూనిటీలకు మోసం చేశారని మోసం చేస్తున్నారని త్వరలోనే ప్రజలు వారికి గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య,వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,కురుమూర్తి యాదవ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ కర్రేస్వా మి,వనం.రాములు,దిలీప్ రెడ్డి,వేణు యాదవ్, మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,ధర్మా నాయక్,హరిశంకర్ నాయుడు,పెద్దింటి.వెంక టేష్,రాజశేఖర్, ఎద్దుల.సాయిక ుమార్,గంధం.పరంజ్యోతి,నాగన్నయాదవ్,స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఇమ్రాన్, హేమంత్ ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము, జోహే బ్, హారీఫ్, క్రాంతి కుమార్ మునయ్య,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం.. సింగరేణి శ్రీకారం

**సింగరేణి సి.ఎం.డి ఎన్. బలరాం**



**మందమర్రి మండలం ఫిబ్రవరి 21,(అగ్ని ధార న్యూస్)**

కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరంకీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం.కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం

జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్సింగరేణి భవన్,ఫిబ్రవరి 21,2025బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో.. నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన,అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు,రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని,ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని,వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు.కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి, అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు.సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో.. ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి, విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా..అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్,సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు,మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్,వేదంతా తదితర కంపెనీల అధికారులు,ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రాజైతే కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డారు





**బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు కంబాలపల్లి అంజి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 18న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతు దీక్ష కార్యక్రమం గురించి పలువురు కాంగ్రెస్ నాయకులు స్థాయికి మించి విమర్శించడం తగదని, గతాన్ని మరిచి విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రైతు బంధు,రైతు బీమా లాంటి కార్యక్రమాలు ఎందుకు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. కెసిఆర్ స్వయంగా రైతు,రైతుల పక్షపాతి, రైతుల కష్టనష్టాలు తెలిసిన గొప్ప అనుభవమున్న వ్యక్తి కాబట్టి దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి ప్రజాభిమానాన్ని పొందారని అన్నారు. తెలంగాణలో రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్ ది అని, రైతులను మోసం చేసి, వంచించి రోడ్డు పాలు చేసిన కీర్తి శిఖరాలు కాంగ్రెస్ నాయకులని అన్నారు. 60 రోజులుగా పాల బిల్లులు అందక పశువులకు పశుగ్రాసము, దాన కొనుగోలుకు పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులకు కనపడతలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఉండేవిధంగా తీర్చిదిద్దితే, దొంగ మాటలు, మాయమాటలు, దొంగ హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకొని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక 13 నెలల పరిపాలనలో తెలంగాణను తిరోగమనానికి నెట్టేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. ఎన్నికలలో వృద్ధులకు, దివ్యాంగులకు ఇస్తామన్న 4000 వేలు,6000 వేలు పెన్షన్లు ఏమయ్యాయని అడిగారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామన్న కాంగ్రెస్ నాయకులు మీరు నేటి వరకు నెరవేర్చిన హామీలపై కడ్తాల్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల వద్దకు ఓట్ల కోసం వెళ్తే తరిమికొట్టే పరిస్థితి ఉందని గ్రహించి ఎన్నికలు నిర్వహించలేకపోతున్నారని అన్నారు. అధికార దాహం కోసం 420 హామీలు ఇచ్చి నేడు హామీల అమలులో విఫలమై ప్రజాగ్రహానికి లోనవుతున్న ప్రభుత్వం మీది కాదా అని ఆరోపించారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ వార్డు సభ్యులు మహేష్, డాన్ శ్రీను, అంజి నాయక్ ,గ్రామ యూత్ ప్రెసిడెంట్ కొప్పు కృష్ణ,మూడ రవి,అంజాత్,గోపాల్,ప్రశాంత్, మొగిళ్ల శేఖర్, రాజు, ప్రేమ్ కుమార్,సిద్ధిగారి సురేష్, కృష్ణ,రాజ,మహేష్,మోబిన్,సురేష్,కిషన్నాయక్,సక్కునాయక్,శ్రీను,శ్రీకాంత్,నవీన్,బాలరాజు,శివ,శ్రీకాంత్ నాయక్,జంగయ్య, సాయి,శ్రీశైలం,తదితరులు పాల్గొ న్నారు.

## మహిళ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల :** కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి గా మచ్చ కవిత, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి రెండవసారి ఆయా పదవుల్లో నియామకమైన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు.. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్టంలొ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం లోకి రావడంలో మహిళా కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువ లేనిదని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామిలన్నింటిని కూడా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నదని ఈ విషయాన్ని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు సన్మాన గ్రహీతలు మచ్చ కవిత,సోగ్రాభి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## లిఫ్ట్ పడి ఒకరికి తీవ్ర గాయాలు

**వరంగల్ :** వరంగల్ గ్రాండ్ గాయత్రి హోటల్ యజమానుల నిర్లక్ష్యంతో లిఫ్ట్ వర్కర్ అంజికి తీవ్ర గాయాలయ్యాయి. త కొంతకాలంగా హోటల్లో లిఫ్ట్ పనిచేయకపోవడంతో లిఫ్ట్ రిపేర్ కోసం వర్కర్ అంజి వచ్చాడు. హోటల్ లో లిఫ్ట్ రిపేర్ చేస్తుండగా పైనుండి ఒక్కసారిగా వర్కర్ మీద లిఫ్టడ్ పడింది. అంజికి లిఫ్ట్ వర్కర్ కు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సెల్లార్ పార్కింగ్ లో లిఫ్ట్ మూసి వేయడంతో ప్రమాదం జరిగింది.

## పురుడు పోసుకున్నతెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ భవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక

**హైదరాబాద్ :** తెలంగాణా లో బిసి జర్నలిస్ట్ ల ఐక్యతకు పునాదులు పడ్డాయి . తాజాగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ పురుడు పోసుకుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో బిసి జర్నలిస్ట్ ల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. బవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక జరిగింది.గౌరవ సలహా దారులుగా సినీయర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్,కైలాష్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్,ప్రసిడెంట్ గా నీలం వెంకన్న, వైస్ ప్రసిడెంటగా ఇంద్రశేన్, ప్రధాన కార్యదర్శిగా బద్దోళ శ్రీధర్ యాదవ్, కో ఆర్డినేటర్ఘ దొమ్మాట వెంకన్న, ఆర్గనైగింగ్ కార్యదర్శిగా మహేశని లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా జర్నలిస్టుల సమస్యల మీద అనేక చర్చలు ప్రస్థావించారు. ముఖ్యంగా మండల్, జిల్లా స్థాయిలో ఫోరం బలోపేతానికి కృషి చేయాలనీ,తీర్మానం చేశారు.

## '2009లో మేం బిక్ష వేస్తే.. కెసిఆర్ ఎంపి అయ్యారు': సిఎం రేవంత్ రెడ్డి

**నారాయణ్పేట : :** దేశంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు కట్టినా.. మట్టి తీసేది మా పాలమూరు బిడ్డలే అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణ్పేట్ జిల్లా అప్పకపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన బిఆర్ఎస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు. '2009లో మేం బిక్ష వేస్తే.. కెసిఆర్ ఎంపి అయ్యారు' అని రేవంత్ పేర్కొన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. పదేండ్ల కెసిఆర్, 11 ఏళ్ల మోడీ పాలనపై చర్చకు తాను వస్తానని.. కెసిఆర్, కిషన్ రెడ్డిలు వస్తారా అని సవాలు విసిరారు.తనపై పగతో పాలుమూరుపై కెసిఆర్ కక్షగట్టారు అని అన్న రేవంత్ పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే చంద్రబాబుతో పంచాయతీ ఉండేది కాదు అని పేర్కొన్నారు.

శనివారం 22 ఫిబ్రవరి 2025
అగ్నిధార



# విజువల్ ఫీస్ట్ గా 'హరిహరవీరమల్లు' సాంగ్ ప్రోమో

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్ తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ రాహుల్ సిప్లిగంజ్ రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.



# నాని బర్త్ డేన ఫ్యాన్స్‌కు ఇచ్చే కానుక ఏంటంటే...

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్' సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు మంచి స్పందన లభించింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్ లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పొజిషన్ లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్ ని తెలియజేస్తోంది. నానికి జోడిగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. దీనికి సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యేడాది మే 1న మూవీ థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.



# చావా తెలుగులో రిలీజ్ లేనట్టేనా?

ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలన్నట్టు ఒక సినిమాని మల్టీ లాంగ్వేజెస్ లో రిలీజ్ చేయాలనుకున్నప్పుడు వీలైనంత త్వరగా ఆ పని చేసేయాలి. చావా టీమ్ ఈ సూత్రం మర్చిపోయింది. కేవలం హిందీ వెర్షన్ ని విడుదల చేసి ఇతర బాషల నుంచి డబ్బింగ్ కోసం వస్తున్న డిమాండ్ చూసి ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటోంది. నిజానికి ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. శంభాజీ మహారాజ్ మరాఠా వీరుడు. ఉత్తరాది రాష్ట్రాలు తప్ప బయట వాళ్ళు దీన్ని అంతగా రిసీవ్ చేసుకోరేమోననే అనుమానంతో వెనకడుగు వేశారు. తేడా కొడితే పబ్లిసిటీ ఖర్చులు కూడా రావని వాళ్లకు తెలుసు. దాంతో ఎందుకొచ్చిన రిస్క్ లెమ్మని చావా అనువాదం చేయకుండా వదిలేశారు. నిజంగా తెలుగులో డబ్ చేసి ఉంటే బ్రహ్మాండమైన ఆదరణ దక్కేదా అంటే ఖచ్చితంగా ఔనని చెప్పలేం. ఎందుకంటే గతంలో జోధా అక్బర్, బాజీరావు మస్తానీ లాంటివి హిందీలో తప్ప మిగిలిన భాషల్లో అద్భుతాలు చేయలేదు. తానాజీ ఒరిజినల్ కే పరిమితమయ్యింది. ఇవే కాదు చావా నిర్మాణ సంస్థ మాడాక్ నిర్మించిన గత చిత్రం స్త్రీ 2 సైతం డబ్బింగ్ కి నోచుకోలేదు. వందల కోట్లు వసూలు చేస్తున్న టైంలోనూ నిర్ణయం మార్చుకోలేదు. సో ఇప్పటికిప్పుడు చావాని డబ్బింగ్ చేసి వదిలితే స్పందన దక్కడం అనుమానమే. ఇక్కడింకో రిస్కుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్, స్కై ఫోర్స్ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలను వేధించిన హెచ్డి పైరసీ చావాకు మొదటి రోజే అంటుకుంది. ఆన్ లైన్లో దొంగతనంగా చూసిన వాళ్ళు తక్కువేం లేరు.



# సమాజంలో దురాగతాలపై ఎక్కుపెట్టిన అస్త్రం

'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి హిట్స్ అందుకున్న లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియో చూస్తే తెలుస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు , రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్' కోసం సర్వం సిద్ధం!

ప్రస్తుతం ది రాజా సాబ్, ఫౌజీ ఒకేసారి సెట్ల మీద పెట్టిన ప్రభాస్ ఎప్పుడెప్పుడు స్పిరిట్ మొదలుపెడతాడాని అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. బాహుబలి స్టార్, యానిమల్ డైరెక్టర్ కాంబో అంటే ప్యాన్ ఇండియా స్థాయిలో మోత మోగడం ఖాయం. అసలు షూటింగ్ ప్రారంభం కాకముందే దీనికి ఓ స్థాయిలో బిజినెస్ ఎంక్వయిరీలు వస్తున్నాయంటే క్రేజ్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. సందీప్ రెడ్డి వంగా ఆల్రెడీ స్క్రిప్ట్ లాక్ చేశాడు. ప్రభాస్ లుక్ కు సంబంధించి స్కెచ్చులు రెడీ అయ్యాయి. డార్లింగ్ ఫ్రీ అవ్వగానే ఫోటో షూట్ చేసి వాటితోనే అనౌన్స్ మెంట్ ఇవ్వాలనే ప్లాన్ ఉందట. తాజాగా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం స్పిరిట్ చిత్రీకరణ మే నుంచి మొదలవ్వొచ్చు. కీలక ఆర్టిస్టుల డేట్లు దొరకని కారణంగా షెడ్యూలింగ్ చేయడం సందీప్ వంగాకు కష్టంగా మారిందట. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం అయినట్టు చెబుతున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com